www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 20 సంచిక (Issue) : 232 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మఋతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru

39 Years of Excellence 1986-2024 | Infinity Learn by Sri Chaitanya

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థుల విశ్వరూపం

(మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

- ఆలిండియా 1 RANK — BIBASWAN BISWAS* — H.T. NO: 245058146 (SC)
- ఆలిండియా 3 RANK — SALLURI VIVEK — H.T. NO: 246133127 (SC)
- ఆలిండియా 4 RANK — VASANTA SRIRAJ — H.T. NO: 246162238 (ST)
- ఆలిండియా 5 RANK — HIMANSHU THALOR* — H.T. NO: 242050438 (OBC)
- ఆలిండియా 6 RANK — RAJDEEP MISHRA* — H.T. NO: 241016176
- ఆలిండియా 8 RANK — P V S D SAI MOHITH — H.T. NO: 246008172 (EWS)
- ఆలిండియా 9 RANK — M E VENKATA PARTHIV — H.T. NO: 246162250 (EWS)
- ఆలిండియా 10 RANK — A S S D B SIDHVIK SUHAS — H.T. NO: 246119101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

RANK	NAME
106	ADITYA ADHANA
112	CHELLURI CHAKRADHAR
120	VAIDIK
122	POTTA NISWANTH
123	SREEKANTH M
124	AYUSH GANGAL
125	MANOJ SOHAN GAJULA
135	ANVESH SUBHAM PRADHAN
142	MEDIKONDURI AARYAN SRIRAM
145	KRISHNA AGRAWAL
149	VISHARAD SRIVASTAVA
150	AKASH KUMAR
152	ARYAN GUPTA
154	BATCHU ADWAITH
156	AARUSH
160	ARCHIT RAHUL PATIL
164	ABHINAV V
165	MARADANA SAI SIVA LOCHAN
167	DORISALA SRINIVASA REDDY
169	KASAVAJJALA SAI SHREYAS
172	P NIKHIL CHANDRA
175	PALAGIRI SATHISH REDDY
178	KRISH JAIN
180	SOHAM DANGE
181	YALAMARTHI SATYA SRI NEELESH
183	GADE V S S R K TEJAS REDDY
185	REDDI ANIL
192	MAVURU JASWITH
204	GUNTAKANTI SAI GOUTHAM
206	INAPAKURTI RAJESH
207	AIKLAVYAVEER SINGH RANA
210	GAUTHAM TATHANDA
213	T SAI DHEERAJ
214	AKARSH RAJ SAHAY
215	YENDIKATLA TAGORE RAVINDRA SREE
219	SHREYAS ASTHANA
223	GURRAM HARI CHAITANYA
224	ARMAN SINGHAL
227	KUMARAKALVA PRABHAKAR REDDY
228	RACHIT AHUJA
233	KONDREDDY SAI HANEESH REDDY
235	MUDDA MANIKANTA PRUTHVI RAJ
238	JULAPELLY HANIKAR RAO
242	AVTANSH GARGYA
244	SIDDU CHANDRA TEJA
248	INESH AGGARWAL
249	SALLURI VIVEK
252	GOLLA LEKHA HARSHAA
253	DESU G V N S ARYA CHARAN
259	PALAKSH GOYAL
260	DIVYAANSH PANKAJ NARKHEDE
264	ARNAV GARG
274	KODALI RAMANA GOPAL
275	SIDDHANT AGRAWAL
283	DHRUV GAUD
297	SHREYAS BALLATIGI
299	ADITHYA A
304	SHUBHRADEEP PAUL
308	KUNTIMADDI HARI HARA TEJA
311	MD KHAJA GHOUSE MOHIUDDIN
318	SRUTARSHI TRIPATHI
326	DHANUKONDA SRINIDHI
333	MURARI GANESH SAI
334	GUNDA GNANESH
339	YASH VASHISHT
353	SIKHAKOLLI GURU SAI TEJA
355	VENNELA NITHEESH KUMAR
369	YASHDEEP SINGH
379	ALAPATI PURNA PRITAM REDDY
384	TUSHAR
393	POLAMARASETTY KARUNYA
395	KESHAV NAVANDAR
399	ANNEPU SATWIK
401	RAMANATHI SRI HARINATH
402	KOTHA HARDHIK REDDY
405	BETHI PRIYESH REDDY
406	THORAT ARNAV GORAKSHNATH
410	AVVARU YASASVI
420	ANNAREDDY VENKATA TANISH REDDY
421	SANVI JAIN
431	AILONI SAHASRANSH REDDY
435	GURNOOR SOHAL
436	RAMIREDDYGARI SURENDHAR REDDY
440	KUSUKUNTLA VISHAL REDDY
454	THAMATAM JAYADEV REDDY
465	ANJAN SINGLA
467	SHUBHAJEET DAS
470	KRISH NARSARIA
481	ANURAG KISHOR PATIL
484	PRABHNOOR
494	VASANTA SRIRAJ
495	VISHRUT GURRALA
508	KAMJULA SUMANTH REDDY
509	DEVESH MARYA
519	SATHVIK PRABHU
522	SANNAPUREDDY RAHUL REDDY
525	RAHUL RAO
544	NIKET GARG
551	KESHAV KAUSHIK
556	LUKKA AKSHARA
573	SUVIT VISHWAKARMA
579	PANCHANENI ASHWIN RAO
591	SHOURYA AGARWAL
599	PULIGADDA SUHAS
600	GOLLAPALLI SURYA VENKATA MANIDEEP
604	CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM
617	BOREDDY SRI SAI ABHINAV REDDY
620	LAKSHIT JAIN
645	SRINIVAS REDDY GUNTAKA
647	ADITYAVARDHAN SRIVASTAVA
658	KAKUMANU DHANUSH
662	RACHIT TUSHARBHAI JANI
670	DASARI UPENDRA
671	KARTIK GOYAL
685	PEDAPROLU LAKSHMI KUSHAL
690	KOLLI SURYA SHASHANK
693	THOTA DHEERAJESWAR
694	MARISETTI SAI CHARAN
696	IBTESAM AHMED
704	MUTHYAPU MANVIK
708	CHESTA JAIN
712	YERRAMGARI RAM CHARAN GOUD
713	BOOSARAJU SACHIN
714	JALAGAM SAI RISHITH
716	SUJAL SATISH MOTAGI
720	THIRAPATI PRUDHVI REDDY
724	LAKSHAY KUMAR
725	BUGADA ROOPANSHA
729	KANAKALA JASWANTH KUMAR
740	PRIYAL PATEL
764	ADISH GUPTA
767	NANNAPANENI HARSHA KIRAN
772	NITHISH B
779	BUDDA TANMAY
780	MOYYA HARSHA VARDHAN
784	AYUSH RAI
787	GOLLA SHRIRAM
792	KALLU VENKATA PRASUN
795	AARON JASON BAPTIST
802	KOLLI KARNAKAR REDDY
803	RAMALINGAM NAIDU ALLU
804	NEELA PRATHIK KUMAR
807	GOVINDU SIDHARTHA REDDY
808	DHRUV MUNDRA
809	SAGARIKA SINHA
813	MOHAMMAD ASAD UR RAHMAN NISAR
836	ADITYA GARG
838	SWAMINATH SHIJU
839	PAKALA TARUN REDDY
844	ERANKI VENKATA JHANANI
845	VADDAMANU AAKASH AADHITHYA
846	PUNEETH NETTEM
852	KONCHADA HARSHITH SUBUDHI
873	CHALLARAPU ABHIRAM
874	RISHABH PARWAL
879	KORADA JAYAVARDHAN
880	PATURI HEMANTH SAI
891	DHAIRYA GOYAL
898	M B THEJESSHWAR
899	VINAYAK CHANDRA SRIVASTAVA
909	LEKHYA PILLARIKUPPAM
926	RATTANDEEP SINGH PUAR
928	PENUGONDA VENKATA SRINIVAS
929	HARI SAI SRI TEJA DIKSHITH
935	PONNAGANTI PAVAN KUMAR
944	KARRI VENKATA KARRENNA VYBHAV
945	RANAGIRI SATHWIK
973	MUTHU S
976	NALLA NANDAN SANTOSH
997	NIHAR CHOUHAN
998	LAKKIREDDY DIXIT REDDY
999	TELAGAMSETTY MANIKANTA SAI
1000	PEMMASANI SRINAADO

Congratulations

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

HYDERABAD
- BOYS RESIDENTIAL - 91000 65899 / 91774 22235 / 87126 00768 / 87126 00769
- GIRLS RESIDENTIAL - 91770 46533 / 91000 91871 / 89779 05063 / 89779 05064
- DAY SCHOLARS - 99486 76603 / 98661 08338

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

Knowledge Hub — ADMISSIONS OPEN — NEET | IIT JEE | FOUNDATION — COACHING CENTRES — www.srichaitanyaknowledgehub.com

- KUKATPALLY : 91774 44352
- AMEERPET : 95151 11054
- KONDAPUR : 95151 11428
- VISAKHAPATNAM : 91774 44307
- DILSUKHNAGAR : 91774 44326
- HIMAYATNAGAR : 91774 44341
- TRIMULGHERRY : 91774 44837

నేటి నుంచి ప్రజావాణి

కామారెడ్డి టౌన్, జూన్ 9: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 10 నుంచి యాదావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసిన ఫిర్యాదులు స్వీకరించామన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక భజన సంకీర్తనలు

తాడ్వాయి, జూన్ 9: తాడ్వాయి మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో రెండో శనివారం సందర్భంగా శబరిమాత భక్తులు ప్రత్యేక ప్రజలు కీర్తనలు నిర్వహించారు. రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. శబరిమాత అమ్మవారి భజన పాటలు పాడుతూ భక్తులను అలరించారు. ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. అంతకు ముందు అమ్మవారి పాలరాతి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 20 సంచిక (Issue) : 232 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru





బదిలీలకు.. వేళాయే!



- కోడ్ ముగియడంతో అధికారులకు స్థాన చలనం
- ఇప్పటికే విద్యాశాఖలో బదిలీలకు, పదోన్నతులకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- విద్యాశాఖలో బదిలీలకు చర్యలు చేపడుతున్న అధికారులు
- ఇతర శాఖల్లోనూ సిద్ధమవుతున్న జాబితా
- రెవెన్యూ, పోలీసుశాఖలో టెన్షన్
- పోస్టింగ్‌ల కోసం మొదలైన పైరవీలు

కామారెడ్డి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): జిల్లా అధికారుల బదిలీలకు రంగం సిద్ధమవుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో అధికారుల బదిలీ జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తికావడం, రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సిద్ధంగా ఉండడంతో అధికారుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లయింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడడం మూడు రోజుల క్రితం ఎన్నికల కోడ్ సైతం తొలగిపోవడంతో అన్ని శాఖల్లో బదిలీలకు వేళ అయిందని అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటికే విద్యాశాఖలో టీచర్ల బదిలీలు, పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ సైతం ఆయా జిల్లాల్లో అధికారులు ప్రారంభించారు. ఆ తర్వాత ఒక్కో శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియ మొదలు కానుంది. ఈ క్రమంలో జిల్లాలో అన్ని శాఖల పరిధిలో కిందిస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పని చేస్తున్న అధికారులకు స్థానచలనం తప్పనిసరిగా మారనుంది. సొంత జిల్లాలు, కుటుంబాలకు దూరంగా ఉంటూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారులంతా బదిలీల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాము కోరుకున్న చోటుకు వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అంతేకాక ఎన్నికల బదిలీలు సొంత జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన వారంతా తిరిగి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారంతా దాదాపు బదిలీలపై వచ్చినవారే ఉన్నారు. ఈ క్రమంలో పాలన సజావుగా సాగాలంటే దూర ప్రాంతాల వారిని తిరిగి కోరుకున్న చోటుకు పంపేందుకు అవకాశం ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు సైతం కోరుతున్నాయి.

విద్యాశాఖలో నేటి నుంచి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ

ఉపాధ్యాయులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ మరోసారి తెరపైకి వచ్చింది. నేటి నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రభుత్వం గతేడాది ఎన్నికల కంటే ముందు ప్రక్రియ చేపట్టిన టెట్ అర్హత తదితర కారణాలతో కోర్టు కేసులు, వరుస ఎన్నికల నేపథ్యంలో ఆలస్యమైంది. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు చేపట్టేందుకు సిద్ధమైంది. పదవి విరమణకి 3 ఏళ్లలోపు ఉన్న వారికి బదిలీ నుంచి మినహాయింపు ఇచ్చింది. సోమవారం నుంచి ఈనెల 22 వరకు మల్టీజోన్-1లో, 30 వరకు మల్టీజోన్-2లో బదిలీలు పదోన్నతులు ఉండనున్నాయి. వివిధ జోన్లు, జిల్లా స్థాయిలో పదోన్న తులు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో ఎస్టీటీలను స్కూల్ అసిస్టెంట్‌లుగా, స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెచ్‌ఎం లుగా, ఎల్ఎఫ్ హెచ్‌ఎ లకు హెచ్‌ఎంలుగా, గ్రేడ్-2 పండిట్‌లను గ్రేడ్-1గా, తెలుగు, హిందీ పండిట్, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. అయితే గతంలో టెట్ పరీక్ష రాసి ఉద్యోగాలు సాధించిన వారు టెట్ లేకుండా ఉద్యోగాలు సాధించిన వారు ఉన్న నేపథ్యంలో పదోన్నతులు ఇవ్వాలనే అంశంపై గందరగోళం నెలకొంది. ఇటీవల కోర్టు టెట్‌తో సంబంధం లేకుండా ఇవ్వాలని సూచించడంతో ప్రక్రియ మళ్లీ మొదలుకానుంది.



కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు

ఎన్నికల బదిలీల్లో సొంత జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన అధికారులు తిరిగి జిల్లాకు వచ్చేందుకు అవకాశాలను ఆలోచిస్తున్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల విధులు నిర్వహించిన వివిధ శాఖల మండల స్థాయి అధికారుల నుంచి మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు ఎన్నికల బదిలీల్లో భాగంగానే వచ్చిన వారు ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా జిల్లా నుంచి బదిలీ అయిన తహసీల్దార్‌లు, ఎంపీడీవో, ఇతర శాఖల అధికారులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. దీంతో తమ సొంత స్థలానికి బదిలీ చేయాలని కోరుతున్నారు. పోలీసు, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్, అటవీ, పంచాయతీ రాజ్, వైద్యఆరోగ్య, విద్య, ఇంజనీరింగ్ తదితర శాఖల్లో పని చేస్తున్న అధికారులు తమకు అను కూలంగా ఉండే పోస్టింగ్‌ల కోసం ముమ్మర తనిఖీలు చేస్తున్నారు.

రెవెన్యూ, పోలీసుశాఖలో టెన్షన్

ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన రెవెన్యూ శాఖలో ఎక్కువగా బది లీలు సాగే అవకాశం ఉంది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, డీటీ అధికారులకు స్థాన చలనం కలిగే అవకాశం ఉంది. జిల్లా పరిధిలోనే పలు మండలాల్లో ఇంటికి దూరంగా పని చేస్తున్న అధికారులు తమ స్థానాల కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. పైరవీల ప్రభావంతో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ దక్కుతుందోనని కొందరు టెన్షన్ పడుతున్నారు. మారుమూల మండలాలతో పాటు ఇతర జిల్లాలకు కలెక్టరేట్‌లో ఆయా సెక్షన్‌ల ఇన్‌చార్జ్‌లుగా, ఆర్డీవో, ఆఫీస్ సూపరింటెండెంట్ బదిలీలు చేస్తారనే గుబులుతో ఉన్నారు. కొందరు కలెక్టరేట్‌లో కీలక శాఖలో కొన్ని ఏళ్లుగా తిష్ఠ వేశారు. పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చిన సీట్లు మాత్రం వదలడం లేదు. కొందరు ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని కోరుకున్న చోట కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఇలాంటి అధికారులకు బదిలీలు ఉండాలని తోటి ఉద్యోగులే డిమాండ్ చేస్తున్నారు. జిల్లా పరిధితో పాటు జోన్, మల్టీజోన్ పరిధిలో పని చేస్తున్న అధికారులు అనుకూలమైన చోట పోస్టింగ్ కోసం పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ వస్తుందోనని అధికార వర్గాల్లో చర్చసాగుతోంది.

జోరుగా పైరవీలు

పోలీసు శాఖలో పని చేస్తున్న ఎస్ఐ, సీఐ, డీఎస్పీల కోసం ఎన్నికల సమయంలో చాలా మంది బదిలీపై వచ్చారు. అదే సమయంలో జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు ఇతర జిల్లాలకు వెళ్లారు. వారంతా మళ్లీ జిల్లాకు వచ్చేందుకు తమ పలుకుబడిని వినియోగిస్తున్నారు. ఇప్పటికే కొందరు పోలీసు అధికారులు రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారు, తమ బంధువులు, తెలిసిన వారితో పోస్టింగ్‌ల కోసం పైరవీలు మొదలు పెట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యేల సిఫారస్ లేఖలకు ప్రాధాన్యత ఇవ్వడంతో కొందరికి పోస్టింగ్‌లు దక్కాయి. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌లో అదే సిఫారస్‌ల పద్ధతి కొనసాగుతుండడంతో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పోలీస్ శాఖతో పాటు యూనిఫాం సర్వీస్‌లైన్, ఎక్సైజ్, ఆర్‌టీఏ, అటవీశాఖ అధికారులు సైతం మంచి పోస్టింగ్ కోసం పైరవీలు చేసుకుంటున్నారు.

గ్రూప్-1 పరీక్షకు 78.79 శాతం హాజరు

- పకడ్బందీగా పరీక్షలు నిర్వహించిన అధికారులు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద లేటుగా వచ్చిన వారికి అనుమతి నిరాకరణ
- 50 మీటర్ల పరిధిలో ఇతరుల నిలిపివేత

కామారెడ్డి టౌన్, జూన్ 9: గ్రూప్ -1 పరీక్షను ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పకడ్బందిగా నిర్వహించామని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మొత్తం 12 పరీక్ష కేంద్రాలలో పరీక్షను నిర్వహించగా 4797 మంది హాజరుకావాల్సి ఉండగా 3780 మంది మాత్రమే హాజరవగా 1017 మంది గైర్హాజరయ్యారన్నారు. మొత్తం 78.79 శాతం మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని అన్నారు. ప్రతీ కేంద్రం వద్ద పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు నిర్వహించి దాదాపు 50 మీటర్ల పరిధిలోనే ఇతరులు రాకుండా ఆపి వేశారు. చేతిలో హాల్‌టికెట్ ఉన్న వారిని మాత్రం పరిశీలించి లోనికి అనుమతించారు. అయితే దాదాపు రెండు గంటల పాటు పరీక్ష కేంద్రాలకు అనుమతించగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఓ ఇద్దరు అభ్యర్థులు సమయం మించిన తర్వాత రావడంతో పోలీసులు వారిని లోపలికి అనుమతించలేదు. దీంతో చేసేది ఏమి లేక వారు వెనుతిరిగి వెళ్లిపోయారు. కాగా పలు సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన సెంటర్లను జిల్లా ఎస్పీ సింధూశర్మ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్పీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న సిబ్బంది

'పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి'

భిక్కనూరు, జూన్ 9: బడీడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి ఎల్లయ్య సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అన్నిగ్రామాల్లో కొనసాగుతుంది. ఈ మేరకు కార్యక్రమంలో బాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను గ్రామస్థులకు వివరించారు. బడీడు పిల్లల వివరాలను ఇంటింటికి వెళ్లి సేకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగైనా విద్యను అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో బోధించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సాగు భారమే

- మరింత పెరిగిన పెట్టుబడి ఖర్చులు
- విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల ధరలకు రెక్కలు
- వీటికి తోడు పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం
- రైతులకు సకాలంలో అందని పంట రుణాలు
- రైతుబంధు విడుదల చేయని ప్రభుత్వం

కామారెడ్డి టౌన్, జూన్ 9: వానాకాలం పంటల సీజన్ మొదలైంది. రైతులు దుక్కులు దున్ని పోలాలను సిద్ధం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల కొనుగోళ్లకు పెట్టుబడి కోసం వెతుకులాట ప్రారంభించారు. గత నాలుగేళ్లుగా ఊరిస్తున్న రుణ మాఫీ అమలు కాకపోవడం ఆగస్టులో సీఎం రేవంత్‌రెడ్డి మాఫీ చేస్తామనడంతో ఇప్పుడు రైతులకు పెట్టుబడులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ప్రస్తుతం రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లే పరిస్థితి లేదు.రుణాలు చెల్లించకపోవడంతో వ్యవసాయ ఉత్పత్తులు అమ్మగా వచ్చిన నగదును బ్యాంకర్లు పాత అప్పులు కింద జమ చేసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. ఇటు బ్యాంకర్లు రుణాలు ఇవ్వక మరోవైపు ప్రభుత్వం రైతుబంధు నిధులను ఇంక రైతుల ఖాతాలో ఇప్పటి వరకు ఇవ్వకపోవడంతో రైతులు పెట్టుబడులకై అప్పుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చుట్టు తిరుగుతున్నారు.

5.14లక్షల ఎకరాలల్లో పంటల సాగు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్ పరిధిలో వానాకాలం పంటల సాగుకు సంబంధించిన ప్రణాళికను వ్యవసాయశాఖ రూపొందించింది. ఈసారి వానాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 5,14,686 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అంచనా వేశారు. ఇందులో ఎక్కువగా వరి పంట సాగవుతుందని నిర్ణయించారు. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా వరి 3,13,965 ఎకరాలలో, సోయాబిన్ 85,444 ఎకరాలలో, మొక్కజొన్న 57,315 ఎకరాలలో, పత్తి 28,730 ఎకరాలలో, కందులు 13,961 ఎకరాలలో, మినుములు 5263 ఎకరాలలో, పెసర్లు 4997 ఎకరాలలో, చెరుకు 2215 ఎకరాలలో ఇతర పంటలు 2200ల ఎకరాలలో సాగవుతాయని అంచనా వేశారు.

పెరిగిన విత్తనాలు, ఎరువుల ధరలు

ఈ సీజన్‌లో ఎక్కువగా వరితో పాటు మొక్కజొన్న, సోయా, పత్తి పంటలు సాగు కానున్నాయి. అయితే పెట్టుబడి ఖర్చులు గతంలో కంటే సుమారు 30 శాతం పెరగనున్నాయి. గత ఏడాది రూ.800ఉన్న పత్తి గింజల ప్యాకెట్ ధర ఈ ఏడాది రూ.850కి పెరిగింది. అలాగే వరి, మొక్కజొన్న విత్తనాల ధరలు కూడా పెరిగాయి. గత ఏడాది పోలిస్తే పురుగుల మందుల ధరలు 35 శాతం పెరిగాయి. దీంతో ఎకరానికి కనీసం రూ.3వేల వరకు పెట్టుబడి ఖర్చు పెరుగనుంది. ఎరువుల విషయానికి వస్తే ఒక యూరియా తప్ప మిగితా కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరితంగా పెరిగాయి.

పెరిగిన పెట్రోల్ ధరలు

పంటల సాగు పెట్టుబడులపై పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం ఎక్కువగా చూపుతుంది. పెట్రోల్ రూ.110, డీజిల్ ధర రూ.100 వరకు చేరడంతో ట్రాక్టర్ కిరాయి ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఏడాది గొర్రె కొట్టు డానికి ఎకరానికి రూ.1400 లనుంచి రూ.1600ల వరకు ఉండగా ఈ ఏడాది ట్రాక్టర్ యాజమానులు ఆ ధరలను రూ.2 వేల వరకు పెంచారు. ఎకరం దుక్కి దున్నితే రూ.1500 వేల వరకు తీసుకుంటున్నారు. దమ్ముల కిరాయి రేట్లు సైతం విపరితంగానే పెరిగాయి. దీంతో ఒక్కో ఎకరానికి ట్రాక్టర్ ఖర్చులే రూ. 4వేల వరకు అదనపు భారం పడనుంది. మరో వైపు పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో పెట్టుకుని కూలీలు ఈ ఏడాది తొలకరి నుంచే కూలీ ధరలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో గత ఏడాది మహిళ కూలీలకు రోజుకు రూ.250 నుంచి రూ.300 వరకు చెల్లించగా ఈ ఏడాది రూ.300 నుంచి రూ.350ల వరకు ఇవ్వాలని అడుగుతున్నారు. ఇక పురుషులకు గత ఏడాది రూ.500 నుంచి రూ.600ల వరకు ఉండగా ప్రస్తుతం రూ. 800ల డిమాండ్ చేస్తున్నారు. ఇలా ప్రతి ఒక్క ధర పెరగడంతో రైతులపై తీవ్ర ప్రభావం పడనుంది. మొత్తం చూస్తే ఒక్కో ఎకరానికిగత ఏడాది కంటే రూ.25 వేల వరకు ఎక్కువగా పెట్టుబడి ఖర్చు కానుంది.



ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నతున్న రైతు

ఘనంగా మృగశిరకార్తె

ఇందల్వాయి, జూన్ 9:ఇందల్వాయి మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం మృగశిరకార్తె ఘనంగా నిర్వహించుకున్నారు. మృగశిరకార్తె సందర్భంగా చేపలు తినాలని, మండలంలోని గన్నారం, సిర్నాపల్లి, ఇందల్వాయి గ్రామాల్లోని చెరువుల వద్ద చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరారు. మృగశిరకార్తెతో వర్షాకాలం నూతన పంటలకు శ్రీకారం చూడతామని మృగశిరకార్తె రోజు నుంచి పంటపొలాలు నూతన విత్తనాలు విత్తేందుకు రైతులు సిద్ధమవుతారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిఇంట్లో చేపల వంటకాన్ని తయారు చేస్తారు, దాని కోసం చేపలను కొనుగోలు చేసేందుకు ప్రజలు బారులు తీరారు.

ఘనంగా బాలాజీ మందిర వార్షికోత్సవ వేడుకలు

కోటగిరి,జూన్9: పొతంగల్ మండల కేంద్రంలోని బాలాజీ మందిర 19వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆలయంలో గణపతి పూజ, గోపూజ, నవగ్రహ, పర్వతోభద్ర మండలిపూజ, పంచామృత అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏర్గట్లలో తైబజార్, పశువుల సంత వేలం

ఏర్గట్ల, జూన్ 9:మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన తైబజార్ పశువుల సంత నేడు వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే అభ్యర్థులు ముందుగా పది వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవీపేట,జూన్9: హైదరాబాద్ ఎంపీగా 5వ సారి గెలుపొందిన అసదుద్దీన్ ఓవైసీని ఆదివారం మండల ఎంఐఎం అధ్యక్షులు అర్షద్ ఖురేషి ఆధ్వర్యంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ దారుసలాంలో ఎంపీని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీపేట ఎంఐఎం అధ్యక్షులు అర్షద్ ఖురేషి, పలువురు నాయకులు ఉన్నారు.

ప్రధాన మంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన నాయకుడు

నవీపేట,జూన్9: ప్రధానమంత్రిగా మూడోసారి నరేంద్ర మోడీ ఆదివారం సాయంత్రం చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మండలానికి చెందిన బీజేపీ యువ నాయకుడు హాజరయ్యాడు. పొతంగల్‌కు చెందిన బందెల ఖుషి పండిత్‌కు ఆహ్వానం అందగా ఆదివారం సాయంత్రం హాజరయ్యారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖిల్లా, జూన్ 9:పదోతరగతి, ఇంటర్మీడియెట్‌లో అత్యధిక మార్కులు సాధించిన శ్రీవైష్ణవ విద్యార్థిని విద్యార్థుల నుంచి ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామ్‌సుందర్ ఆచార్య, నాగరాజు ఆచార్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ ఆధార్‌కార్డు, పాఠశాల బోనాఫైడ్, ఉత్తీర్ణత జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నెత్తురోడిన రహదారులు

- వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ప్రమాదాలు
- ఏడుగురి మృతి, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

పెబ్బేరు/ సదాశివపేట/ కృష్ణకాలనీ, జూన్ 9: రాష్ట్రంలో ఆదివారం రహదారులు నెత్తురోడాయి. వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌కు చెందిన జైన సాధువులు విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, ప్రియాంకర్ రాజ్, భగవాన్‌భాయ్, హేమల్ ప్రవీణ్‌షా, పునీత్ మహరాజ్ మత ప్రచారం నిమిత్తం కాలినడకన బయలుదేరి శనివారం రాత్రి వనపర్తి జిల్లా రంగాపురం గ్రామంలో బసచేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున బయలుదేరిన వారిని రంగాపురం శివారులో హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో భగవాన్‌భాయ్(36), హేమల్ ప్రవీణ్‌షా (32) అక్కడికక్కడే మృతి చెందగా, విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, పునీత్ మహరాజ్, ప్రియాంకర్ రాజ్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మహరాజ్(50) మృతి చెందారు. మిగిలిన ఇద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉన్నాల్ గ్రామానికి చెందిన దంపతులు హజీ షాబాజ్ కుటుంబంతో కారులో ఆదివారం హైదరాబాద్ నుంచి బీజాపూర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. అదే సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ కూడా బలంగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల మధ్యన కారు ఇరుక్కుని నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో షాబాజ్ భార్య సమ్రీన్ బేగం(35), మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయ్ దూబే(45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హజీ షాబాజ్, అతడి కుమారులు జునైద్, అబ్దుల్లాతో పాటు, మరో లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనలో భూపాలపల్లి జిల్లాలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నరేశ్(38), రేగళ్ల ప్రమోద్ (24), రేగళ్ల సిద్దు పని నిమిత్తం ఒకే బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మేడారం నుంచి భూపాలపల్లికి వెళ్తున్న కారు అదుపుతప్పి కమలాపూర్ వద్ద వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ప్రమోద్ మృతి చెందగా.. సిద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.


సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

విజయవాడ-హైదరాబాద్ హైవేపై దోపిడీ

- కారులో నిద్రిస్తున్న వారిపై దుండగుల దాడి
- ఆపై రూ.3 లక్షల విలువైన ఆభరణాల చోరీ
- నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘటన

చిట్యాల రూరల్, జూన్ 9: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున దారిదోపిడీ జరిగింది. సుదీర్ఘ ప్రయాణంతో అలసిపోయిన దంపతులు హైవే పక్కన బస్‌బే మార్గంలో కారులో విశ్రాంతి తీసుకుంటుండగా దొంగలు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన పంచాక్షరి-అఖిల దంపతులు. వీరికి ఏడాదిన్నర కుమారుడు దేవాంశ్ ఉన్నాడు. పంచాక్షరికి సోదరి శ్రుతి ఉంది. పంచాక్షరి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో, శ్రుతి మరో సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం తోట్లపాలెం నుంచి పంచాక్షరి-అఖిల దంపతులు, వారి కుమారుడు దేవాంశ్, శ్రుతి కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ హైవేలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చేసరికి కారు నడుపుతున్న పంచాక్షరి అలసిపోయాడు. నిద్ర వస్తుండటంతో ఆదివారం వేకువజామున 2.30 గంటలకు కారును సర్వీస్ రోడ్డులోని బస్‌బేలో ఓ ట్రాలీ వెనుక వాహనాన్ని నిలిపాడు. కార్ డోర్‌లాక్ వేసి లోపల నిద్రించారు. సుమారు 3.45 గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖం కనబడకుండా వస్త్రాలు కట్టుకుని పెద్దబండరాయితో కారు ముందుభాగంలోని కుడి, ఎడమవైపు అద్దాలను ధ్వంసం చేశారు. ముందుసీట్లలో నిద్రిస్తున్న పంచాక్షరిని, శ్రుతిని కారులోంచి బయటకు లాగి రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. పంచాక్షరి వేలికి ఉన్న 10 గ్రాముల బంగారు ఉంగరం, శ్రుతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు, అఖిల మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని సమీపంలోని తోటలోకి పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన పంచాక్షరి, శ్రుతిలను గమనించిన ఓ వ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని ఆపి.. వారిని చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కాగా, దోపిడీ జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదివారం పరిశీలించారు.

అమరావతిలో మొదలైన పనులు

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు

- రహదారుల బాగు పనులు షురూ
- ఆగిపోయిన నిర్మాణాలు ప్రారంభం
- రాజధానిలో సీఎస్ సుడిగాలి పర్యటన

తుళ్లూరు, జూన్ 9: గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మళ్లీ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అమరావతిలో నిలిచిపోయిన వివిధ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్ధండరాయునిపాలెంలోని సీఆర్‌డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. రాయపూడి రెవెన్యూలో నిర్మాణం పూర్తికావచ్చిన సీఆర్డీఏ రీజినల్ కార్యాలయాన్ని, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవో నివాస భవనాల సముదాయాలను.. హైకోర్టు తదితర ప్రాంతాలను సీఎస్ పరిశీలించారు. శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల ఫౌండేషన్ వరకు వచ్చి ఆగిపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. రాజధాని ప్రాంతం చిట్టడవిలా మారి ఉండడంతో తొలుత పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులకు ఆదేశించారు. 200 పొక్లెయిన్లు చిట్టడవిగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. రోడ్లు బాగు చేయడంతోపాటు గతంలో జరిగిన నిర్మాణాల వద్ద మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, జంగిల్ క్లియరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలని సీఎస్ నీరబ్ కుమార్ సూచించారు. రాజధానిలో అన్నిచోట్లా వీధి లైట్లు వెలగాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎస్ అమరావతి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎస్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ వివేక్, అదనపు కమిషనర్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విలేకరులతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయడానికి 25 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. రాజధాని రైతుల వార్షిక కౌలును త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రాజధానిలో చంద్రబాబు అప్పగించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామని ప్రకటించారు. రేయింబవళ్లు జేసీబీ యంత్రాలు జంగిల్ క్లియరెన్స్ పనులలో నిమగ్నమయ్యాయని, ఇప్పటికే 80 యంత్రాలు పనులు చేస్తున్నాయని తెలిపారు. నిర్మాణంలో వినియోగించి తుప్పుపట్టిన ఇనుము విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు.


రాజధాని అమరావతిలో పర్యటించిన ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

చకచకా పనులు

- చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్, డీజీపీ

గన్నవరం, జూన్ 9: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో సీనియర్ అధికారులు, టీడీపీ నేతల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు ఆదివారం పరిశీలించారు. 60 మంది కూర్చునే విధంగా 80 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు, 8 అడుగల ఎత్తులో స్టేజీని నిర్మిస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం 800 అడుగుల పొడవు, 420 అడుగుల వెడల్పు ఉన్న జర్మన్ హ్యాంగర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని మోదీతోపాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు వస్తుండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలింత మృతి!

- వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని ఆందోళన
- రూ.8 లక్షల పరిహారంతో రాజీ!

గద్వాల క్రైం, జూన్ 9: కాన్పు కోసం వచ్చిన ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో చనిపోయింది. అయితే, డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన శివలీల(19)కు గత ఏడాది అదే మండలంలోని కుర్వపల్లికి చెందిన రాజుతో వివాహమైంది. నిండు చూలాలు అయిన శివలీలను ఈనెల 5న కాన్పు కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గర్భంలోని బిడ్డ హృదయస్పందన సక్రమంగా లేదని, వెంటనే సిజేరియన్ చేయాలని వైద్యులు సూచించారు. మరుసటి రోజు సిజేరియన్ చేయగా శివలీలకు మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం అయిన వెంటనే బాలింత కోమాలోకి వెళ్లింది. దాంతో ఆమెను ఆస్పత్రి సిబ్బంది కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి బాలింత మృతి చెందిందని కర్నూల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అయితే శివలీల అంతకుముందే చనిపోయిందని, అయినా వైద్యులు దాచిపెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే శివలీల చనిపోయిందని గద్వాలలోని ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే కుర్వపల్లికి చెందిన ఓ నాయకుడు బాధిత కుటుంబానికి రూ.8లక్షల పరిహారం ఇచ్చేలా మాట్లాడి పంచాయితీ తెంచినట్లు తెలిసింది.

జూరాలకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అమరచింత, జూన్ 9: జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. జూరాల ప్రాజెక్టులో గత వారం 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.618 టీఎంసీలకు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజులుగా జూరాలకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉంటోంది. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి సత్యసాయి పంప్ హౌస్‌ల ద్వారా సాగునీటి సరఫరా, ఇతర అవసరాలకు 149 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

సారీ తమ్ముడు చచ్చిపోతున్నా..

- భార్య వివాహేతర సంబంధం
- మనోవేదనతో భర్త ఆత్మహత్య
- చనిపోయే ముందు సెల్ఫీ వీడియో

హుజూర్‌నగర్, జూన్ 9: "అరె తమ్ముడు, నా పిల్లలను మంచిగా చూసుకోరా. చెల్లి స్వప్న.. నేను చచ్చిపోతున్నా! మన కుటుంబాల్లో ఇలాంటి వాళ్లు ఉండొద్దు. ఎంతకైనా పోరాడు, వదలొద్దు".. అంటూ భార్య వ్యవహారంతో విసుగుచెందిన ఓ భర్త ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోలో వెళ్లగక్కిన ఆవేదన ఇది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, వద్దని వారించినా వినకపోవడంతో విసుగెత్తిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. హుజూర్‌నగర్‌కు చెందిన చిట్టిప్రోలు రంజిత్(35) వృత్తిరీత్యా ఫొటోగ్రాఫర్. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళను 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా సీతారాంనగర్ కాలనీలో రంజిత్ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. తన భార్య ఒక హోటల్ యజమాని కుమారుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు రంజిత్‌కు తెలిసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రంజిత్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన రంజిత్ తన పిల్లలను తీస్కోని మఠంపల్లిలోని చెల్లెలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం హుజూర్‌నగర్‌కు తిరిగొచ్చిన రంజిత్ ఇంట్లో ఉరివేసుకున్నాడు. అంతకు ముందే సెల్ఫీ వీడియోలో తన చావబోతున్నానని, అందుకు భార్య తీరు కారణమని, తన పిల్లలను బాగా చూసుకోవాలని తమ్ముడు, చెల్లెల్ని వేడుకున్నాడు. శనివారం సాయంత్రం రంజిత్ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు. కాగా రంజిత్ పెట్టుకున్న సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌ను అతని మిత్రుడు ఆలస్యంగా గమనించడంతో ఈ వీడియో వ్యవహారం బయటకు వచ్చింది. కాగా, రంజిత్ మృతికి కారణమైన భార్య, హోటల్ యజమాని కుమారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమాని కుమారుడు, రంజిత్ భార్యను కేసు నుంచి తప్పించేందుకు కొంతమంది కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.


రంజిత్(ఫైల్)

టెస్కాబ్‌లో అవిశ్వాసంపై నేటి సమావేశం రద్దు!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్)లో సోమవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానంపై సమావేశం రద్దు అయ్యింది. ఇప్పటి వరకు టెస్కాబ్ చైర్మన్‌గా కొనసాగిన కొండూరు రవీందర్‌రావు, వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలపై పాలకవర్గ సభ్యులు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెడుతూ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే అవిశ్వాసాన్ని ఎదుర్కోవటం ఇష్టం లేని రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇటీవల తమ చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అవిశ్వాసంపై సమావేశంతో అవసరం లేకుండాపోయింది. అయితే పాలకవర్గాన్ని ఎన్నుకోవటానికి నేడో, రేపో సమావేశం కానున్నారు. మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని టెస్కాబ్ చైర్మన్‌గా చేయటానికి ముఖ్యమంత్రి, మంత్రివర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఎన్నిక నిర్వహించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో టెస్కాబ్ పాలకవర్గ ఎన్నికలు లాంఛనంగా జరగనున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- పొలంలో కరెంటు షాక్‌తో అన్నదాత మృతి

పాపన్నపేట/నార్కట్‌పల్లి, జూన్ 9: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో టప్ప మల్లేశం(38) అనే రైతు కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. వడగళ్ల వానతో పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రుణభారం పెరిగిపోవడంతో గత నెల 30న కౌలు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇక, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి (58) అనే రైతు విద్యుదాఘాతంతో పొలంలోనే ప్రాణాలు వదిలాడు. కౌలుకు తీసుకున్న పొలంలో ఉన్న బోరు మోటారుకు మరమ్మతులు చేయించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.

'హాక్ ఐ' హ్యాకర్ అరెస్టు

- ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్‌ఎంఎస్ పోర్టల్ యాప్‌లను హ్యాక్ చేసి డేటా చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఈ నెల 8న ఢిల్లీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకర్ చోరీ వివరాలను databreachforum.st లో పోస్ట్ చేసి, ఆ డేటాను 150 డాలర్ల (రూ.12,529)కు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు కూడా అందులో ఉంచినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అధునాతన సాంకేతికతతో ఢిల్లీలో 20ఏళ్ల జతిన్ కుమార్(యూపీకి చెందిన)ను నిందితుడిగా గుర్తించారన్నారు. అతడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు వివరించారు. కాగా, హాక్‌ఐ యాప్ డేటాలో మొబైల్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ వంటి సమాచారమే ఉంటుందని.. డీజీపీ తెలిపారు. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం లీక్ కాలేదన్నారు.

సైబర్ బాధితులకు రూ.7.9 కోట్లు రికవరీ చేశాం


- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్ము రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీజీఎస్‌ఎస్‌ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల అధికారుల సమన్వయంతో ఈనెల 8న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టీజీసీఎస్‌బీలో 4,144 కేసులు నమోదు కాగా, జాతీయ లోక్ అదాలత్‌లో 2,973 కేసుల్లో బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్మును తిరిగి ఇప్పించగలిగామని వివరించారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లోనూ 803 కేసులను పరిష్కరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన రూ.3,66,83,748ను బాధితులకు ఇప్పించినట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

వానాకాలం మొదలైనా పెట్టుబడి సాయమేదీ?

- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు
- విత్తనాల కొరత రాకుండా చూడటంలో విఫలం: హరీశ్‌రావు

నంగునూరు, జూన్ 9: వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. విత్తనాలకు కొరత లేకుండా చూడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో రైతు నాగేంద్రం సాగుచేసిన ఆయిల్ పామ్ మొదటి పంట కోత పనులు ఆదివారం చేపట్టగా.. హరీశ్‌రావు ఆ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పంట బోనస్ హామీ బోగస్‌లా మారిందని విమర్శించారు. కేవలం సన్న వడ్లకే బోనస్ అనడం మాట తప్పడమేనన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. అలాగే, పామాయిల్ దిగుమతిపై తొలగించిన సుంకాన్ని మళ్లీ విధించాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహించాలన్నారు.


ఆయిల్ పామ్ గెలలను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

బీజేపీ నాయకుల సంబరాలు

ఎల్లారెడ్డి, జూన్ 9: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ బీజేపీని ఆదరించి ఎక్కువ మెజారిటీ ఇచ్చినందుకు ఎల్లారెడ్డి నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరూ చాలా కష్టపడ్డారని దాని ద్వారానే ఈరోజు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ మెజారిటీ సాధించిందని అన్నారు. ఎల్లారెడ్డి ప్రజలకు ప్రత్యేకంగా రుణపడి ఉంటామని వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా ఇలాగే బీజేపీ పార్టీని బలోపేతం చేసి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగిరెడ్డిపేట్ రాజ్‌దాస్, మండల అధ్యక్షులు నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు సతీష్, అల్లం పండరి, గణేష్, నక్క గంగాధర్, బాలరాజ్, రమేష్, ఆకుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



లింగంపేటలో బాణాసంచ కాలుస్తున్న బీజేపీ నాయకులు

మద్నూర్: దేశ ప్రధానిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఢిల్లీలో ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు తుకారం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, నాయకులు అజయ్, శ్రీపాద, కృష్ణ, సంతోష్ యాదవ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న పైడి ఎల్లారెడ్డి

లింగంపేట: లింగంపేట మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ప్రధానమంత్రిగా మూడవ సారి మోదీ ప్రమాణ స్వీకారం చేయడంతో బీజేపీ కార్యకర్తల్లో ఆనందం ఉత్సాహంతో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల కన్వీనర్ దత్తురాంలు మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మోదీపై అభిమానంతో కాంగ్రెస్ పార్టీ కంటే 15వేల 832ఓట్లు అధికంగా వచ్చాయని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డిలో బీజేపీ జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీను, నాయకులు రాంచందర్, నవీన్, బొల్లారం సాయిలు, రామకృష్ణ, క్రాంతీ, అనిల్, పోశెట్టి, వెంకటేశం, నరహరీలతో పాటు నాయకులు ఉన్నారు.



అమర్లబండలో బోనాలను ఊరేగిస్తున్న గ్రామస్థులు

గ్రామాల్లో గ్రామ దేవతల పండుగ

సదాశివనగర్, జూన్ 9: మండలంలోని అమర్లబండలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల ఆశీర్వాదం వల్లనే మంచి వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రజల నమ్మకం, ప్రతి ఇంటి నుంచి బోనాలను డప్పువాయిద్యాలతో ఊరేగింపు నిర్వహిస్తు గ్రామదేవతల గుండ్ల వద్ద ప్రదక్షిణ నిర్వహించి అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు.

రాజంపేట: మండలంలోని గుండారంలో గ్రామదేవతల పండుగను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఎడ్లబండ్ల ప్రదర్శనతో మొదలై బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ లక్ష్మన్ తెలిపారు.ప్రతి సంవత్సరం వానకాలం పంటలు వేసే ముందు గ్రామంలో గ్రామదేవతలకు ఎడ్లబండ్ల ప్రదర్శన బోనాల ఊరేగింపు రథం తీంపుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు

గంగమ్మవాగు పనులను త్వరగా పూర్తిచేయాలి

రామారెడ్డి, జూన్ 9: గంగమ్మ వాగు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్అండ్ఎస్ఈ హనుమంత్‌రావు తెలిపారు. ఆదివారం రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ బ్రిడ్జి పనులను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో పనులను వేగవంతంగా నాణ్యతతో చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏఈ రవితేజ, కాంట్రాక్టర్‌లు రమేష్‌రెడ్డి, గుడెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుల్తాన్‌పేట్‌లో లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న భక్తులు

లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

మద్నూర్, జూన్ 9 : మండలంలోని సుల్తాన్‌పేట లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఖడ్గం మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోనూతనంగా నిర్మించిన ఆలయంలో లక్ష్మమ్మ విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామస్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఆలయంలో పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకుని బోనాలను సమర్పించారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామస్తులందరూ కార్యక్రమానికి తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది.

మున్నూరుకాపు సదర్ సంఘం ఎన్నిక

రామారెడ్డి, జూన్ 9: రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో మున్నురుకాపు సదర్ సంఘంను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గంద్ర నర్సింలు, ఉపాధ్యాక్షులుగా పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా సుతారి సత్యం, కోశాధికారిగా లింగం, కార్యవర్గ సభ్యులుగా దర్శనం, బండి నరేష్, సత్యనారాయణ, నర్సింలు, గాజుల మల్లేష్, నరేష్, శివరాజు, సిద్దయ్య, పెద్ద గంగారాం, వసంత్ తదితరులను ఎన్నుకున్నారు.

పశువుల షెడ్డు ధ్వంసం

తాడ్వాయి, జూన్ 9: మండలంలోని కరడ్‌పల్లి గ్రామంలో శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో గ్రామానికి చెందిన గొల్లఅంజయ్య పశువుల రేకుల షెడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ప్రమాదంలో రూ.5లక్షల ఆస్తినష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందని అంజయ్య పశువుల కోసం రేకుల షెడ్డు వేసుకోగా ఈదురుగాలుల వర్ష పడడంతో ఈ ప్రమాదం జరిగింది. మూడు ఆవులకు స్వల్ప గాయాలయ్యాయి. భారీ నష్టం జరిగినందున అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం చేయాలని గ్రామస్తులు కోరారు.



లింగంపల్లి కలాన్‌లో పోచారం ప్రధాన కాలువపై దిమ్మెల వద్ద అర్ధాంతరంగా నిలిచిన బ్రిడ్జి పనులు



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన మాజీ మంత్రి హరీష్‌రావు

నిలిచిపోయిన లింగంపల్లి కలాన్ బ్రిడ్జి నిర్మాణం పనులు

- రూ. 50.9 లక్షలతో పోచారం ప్రధాన కాలువపై బ్రిడ్జి మంజూరు
- దిమ్మెల వద్ద అర్ధాంతరంగా ఆగిన నిర్మాణం
- ఏడాది కాలంగా పూర్తి కాని పనులు
- పట్టించుకోని అధికారులు

నాగిరెడ్డిపేట, జూన్ 9: నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామం వద్ద పోచారం ప్రధాన కాలువపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పోచారం ప్రధాన కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 50 లక్షల 90 వేల రూపాయలు మంజూరు చేసింది. దీంతో అప్పటి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గత ఏడాది 28 మే 2023న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం కాంట్రాక్టర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం పనులు ముందు చురుగ్గా సాగగా, పనులు దిమ్మెల వరకు కొనసాగి అర్ధాంతరంగా నిలిచిపోయాయి. బ్రిడ్జి నిర్మాణం పనులను మాజీ మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేసి ఏడాది గడిచినా ఇప్పటికీ నిర్మాణం పనులు పూర్తి కాకపోవడం పట్ల స్థానికులు విమర్శిస్తున్నారు. లింగంపల్లి కలాన్ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఈ బ్రిడ్జి నిర్మాణం ఎంతో అత్యవసరమైందని, లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన రైతులు భూములు పోచారం ప్రధాన కాలువ అవతలి వైపు ఉండటంతో వ్యవసాయ పనుల కోసం రైతులు నిత్యం ఈ కాలువలో నుంచే దాటి వెళతారు. దీంతో వర్షాకాలంలో పంటల సాగు కోసం ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల జరిగేటప్పుడు ఈ ప్రధాన కాలువ నీటితో నిండుగా ఉన్న ఈ నీళ్ళ నుంచే రైతులు ఈదుకుంటూ అవతలి ఒడ్డుకు వెళుతుంటారు. లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన రైతులు సాధారణంగా కాల్వ అవతలి ఒడ్డుకు వెళ్లాలంటే బంజారా గ్రామం నుంచి వెళ్లాల్సి ఉండటంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సిన ఉండటంతో గ్రామానికి చెందిన చాలా మంది రైతులు గ్రామం పక్కనే ఉన్న ఈ ప్రధాన కాలువలో దిగే అవతలి వైపుకు దాటి వెళుతుంటారు. ఇలా నీళ్ళ నుంచి కాలువ దాటుతున్న క్రమంలో గతంలో గ్రామానికి చెందిన ఒకరిద్దరూ రైతులు నీట మునిగి మృతి చెందిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. దీంతో లింగంపల్లి కలాన్ గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కృషి మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పోచారం ప్రధాన కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి 50.9 లక్షల రూపాయలను మంజూరు చేసింది. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు కొంత వరకు జరిగిన అనంతరం సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం పనులు మధ్యలో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పనులు నిలిచిపోయి సుమారు 8 నెలలు గడుస్తున్నా సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు పడే అవకాశం ఉన్నందున బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కలిసికట్టుగా అడుగేద్దాం.. కామారెడ్డి అభివృద్ధికి కృషి చేద్దాం

- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

కామారెడ్డి టౌన్, జూన్ 9: కామారెడ్డి అన్ని రకాలుగా అభివృద్ధి చెందేందుకు కలిసికట్టుగా అడుగేద్దాం.. కామారెడ్డి అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజారెడ్డి గార్డెన్స్‌లో కామారెడ్డి అభివృద్ధి శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించగా పెద్దఎత్తున పట్టణ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామారెడ్డిని రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి మయంగా తయారు చేసేందుకు పుర ప్రజలు సహకరించాలని అన్నారు. మున్సిపల్ ట్యాక్సుల విషయంలో, పార్కింగ్, ఓపెన్ ప్లాట్ల విషయంలో కొన్ని సందర్భాలలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీలో అన్ని వర్గాల వ్యాపారులు, ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అవినీతి కారణంగానే కామారెడ్డి అభివృద్ధి కుంటుబడుతుందని అన్నారు. కలిసికట్టుగా పనిచేసి కామారెడ్డి అభివృద్ధికి కృషిచేద్దామని అన్నారు. మొదటి అడుగు తనతోనే మొదలవుతుందని ఎక్కడ ఏ అవసరం వచ్చిన ఆర్థికంగా ముందడుగు తాను వేస్తానని ప్రజలు సైతం తమ నైతిక బాధ్యతను నెరవేర్చుకునేందుకు తగిన విధంగా సహకరించాలని కోరారు.అనంతరం ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూపడంతో పాటు ప్రజలు సహకరిస్తే అభివృద్ధి ఏ విధంగా సుందరమయంగా ఉంటుందనేది వివిధ రకాల అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు, సీనియర్ సిటిజన్‌లు, న్యాయవాదులు, మహిళలు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచి అభివృద్ధికి తమంతా సహకరిస్తామని పేర్కొన్నారు.

భూ సమస్యలు పరిష్కారమయ్యేనా?



తహసీల్దార్ కార్యాలయానికి పనుల కోసం వచ్చిన జనం

మద్నూర్, జూన్ 9:ఉమ్మడి మద్నూర్ మండలంలో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకున్న రైతులు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, దాని స్థానంలో మెరుగైన పారదర్శకమైన పోర్టల్ అందుబాటులోకి తెస్తామని ఎన్నికల సమయంలో ఆపార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ధరణి పోర్టల్ వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు, పోర్టల్ ప్రక్షాళనపై అధ్యయనానికి కమిటీని నియమించారు. కమిటీ సిఫారసులు అందేలోపుగా ఇప్పటికే ధరణిలో భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకుని పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం తహసీల్దార్, ఆర్డీవోలకు లాగిన్ ఇచ్చింది. మద్నూర్, డోంగ్లీ మండలాల్లో సుమారు వందకుపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో ఆధార నెంబర్లు తప్పుగా నమోదు కావడం, పేర్లు, జెండర్ తప్పుల సవరణ కోసం భూముల విస్తీర్ణ సర్వే నెంబర్ మిస్సింగ్ తదితర సమస్యలతో దరఖాస్తు చేసుకున్నారు. భూములను దశాబ్దాల తరబడి సాగుచేసుకుంటున్న కొత్త పాస్ పుస్తకాలు జారీ కాకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. ధరణి పోర్టల్ ప్రవేశపెట్టడానికి ముందు అప్పటి ప్రభుత్వం అధికారులకు తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా రికార్డుల ప్రక్షాళన, ఎల్ఆర్‌యూపీ నుంచి ధరణిలో నమోదు సమయంలో పలు తప్పులు అయి దీంతో పలువురు తమ భూములకు సంబంధించిన పాస్‌బుక్‌లు పొందలేకపోయారు. కొందరికి పాస్‌బుక్‌లు వచ్చిన అందులో కొన్ని సర్వే నెంబర్లు భూమి మాత్రమే నమోదైంది. ఇతర సర్వే నెంబర్లలో భూముల వివరాలు రికార్డుల్లో నమోదు కాలేదు. ఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండలాల్లో తహసీల్దార్లు ఈపాటికి ఖాతా మెర్జింగ్ (రెండు ఖాతా మెంబర్లు ఉన్న యజమానికి ఒకే ఖాతాలో చేర్చటం) తప్పుగా నమోదైనపేర్లు ఫోటో మార్పు, ఆధార్ నెంబర్ తప్పుగా నమోదైతే సరి చేయటం జెండర్‌మార్పు తదితర వివరాలు సరి చేయడం జరిగినట్లు తహసీల్దార్లు వెల్లడిస్తున్నారు. ఆర్ఎస్ఆర్‌తో అసలు సమస్య ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ధరణి ఆదేశించినప్పటికీ అధిక శాతం దరఖాస్తులు ఆర్ఎస్ఆర్‌తో ముడిపడి ఉన్నవే ఉన్నాయి. ఆర్ఎస్ఆర్ సమస్యతో రుణపడి ఉన్న దరఖాస్తులను సీసీఎల్ఏకు పంపాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఆర్ ఖాళీ లేకుండా దరఖాస్తులు సీసీఎల్‌కు వెళ్లిన ప్రయోజనం ఉండదని పలువురు ప్రశ్నిస్తున్నారు.



పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

తిప్పాపూర్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

భిక్కనూరు, జూన్ 9: భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ ఉన్నత పాఠశాలలో 2023-24 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఒకచోట చేరి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఈ మేరకు పాత విషయాలను గుర్తుచేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ ఇకపై ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటుగా గ్రామంలో తమతో తోచిన విధంగా సేవా కార్యక్రమాలను చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీలనాగరాజు

అనుమతిలేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి టౌన్, జూన్ 9: అనుమతిలేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు అన్నారు. చాలా పాఠశాలల్లో అనుమతి లేకుండా కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని, అలాగే ఒక భవనం నుండి మరో భవనంలోకి మార్చిన విషయంలో కూడా నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారం ఫీజులు పెంచేసి, విద్యాసంస్థలోనే పుస్తకాలు,దుస్తులు లాంటివి అధిక ధరలకు విక్రయిస్తు అధిక మొత్తంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. విద్యాహక్కుచట్టాన్ని అమలు చేయకుండా ఇష్టానుసారంగా నడుపుతున్న పాఠశాలలపై డీఈవో చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, సంతోష్, పెద్దోళ్ల మహేష్, నరేష్, రాజేందర్, స్వామి, ప్రభంజన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

- జడ్పీ ఫ్లోర్‌లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

రామారెడ్డి, జూన్ 9: రామారెడ్డి మండల కాంగ్రెస్ సమావేశంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్‌లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని తెలిపారు. పని చేసిన ప్రతీ కార్యకర్తకు భవిష్యత్తులో మంచి పేరు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్‌రెడ్డి, నేతలు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ప్రసాద్, లక్ష్మీరాజం, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు

గ్రూప్-1 పరీక్ష రాసి వస్తుండగా ప్రమాదం

బోధన్‌రూరల్,జూన్9:బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామశివారులో జిల్లా కేంద్రంలో గ్రూప్ వన్ పరీక్ష రాసి వస్తుండగా ఆదివారం సాయంత్రం ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టడంతో గాయాలైనట్లు బోధన్‌రూరల్ ఎస్ఐ నాగనాథ్ తెలిపారు. ఎదురుగా ద్విచక్రవాహనంపై వస్తున్న షేక్.షాదుల్ అనే వ్యక్తి గ్రూప్‌వన్ పరీక్ష రాసి వస్తున్న ఇసాక్ పాషా అనే వ్యక్తిని ఢీకొట్టగా తీవ్ర గాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

బిచ్కుంద, జూన్ 9: మండలంలోని గుండె నెమలి ఇసుక క్వారీ నుంచి వేబిల్లు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు లారీలను పట్టుకున్నట్లు ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా గుండె నెమలి నుంచి ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీల పత్రాలు పరిశీలించి ప్రభుత్వ అనుమతుల ఇసుక వేబిల్ లేకపోవడంతో లారీలను పోలీసుస్టేషన్ తరలించినట్లు తెలిపారు. పట్టుకున్న వాటిలో రెండు టిప్పర్లు ఐదు లారీలు కాగా ఒక లారీ డ్రైవర్ రోడ్డుపైనే లారీని వదిలి పారిపోయినట్లు మిగితా నాలు లారీలు రెండు టిప్పర్ అండ్ పోలీసుస్టేషన్‌లు తరలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలుచేపడతామన్నారు. మంజీర పరివాహక ప్రాంతాల నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా లారీ లేదా ట్రాక్టర్ ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదుచేసి వాహనాలు సీజ్‌చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

బీర్కూర్‌లో రామోజీకి ఘన నివాళులు

బీర్కూర్, జూన్ 9 : ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మృతి పట్ల బీర్కూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆదివారం బీర్కూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరని లోటని అన్నారు. తెలుగు పాత్రికేయతకు రామోజీరావు విశ్వసనీయత జోడించారని, మీడియా రంగానికి ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కర్లకంటి ప్రవీణ్‌కుమార్, గంగాదర్, కిరణ్‌కుమార్, గణేష్, గంగారాం, మేకల రవి, గంగరాజులగౌడ్, రామకోటి, శ్రీనివాస్, మోహన్, నరేష్, సుభాష్, రవి పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- రక్షణ
శాంతి	- ఓసీ
ప్రియా 70	- మనమే
ప్రియా 35	- సత్యభామ

బాన్సువాడ

మహేశ్వరి	- మనమే
వెంకటేశ్వర	- గం గం గణేశా

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	151	219	249
వెన్‌కాబ్(కిలో)	:	162	222	260





పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. **జ్యోతి శ్రీవాస్తవ** పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.

ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> **ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.**



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్, ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పండం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్‌ఆర్‌ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహా'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.



తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.

తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్ఛారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్లడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు స్మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: **K. Srinivas**, Ph. Nos. 08461- 293307, RNI NO: AP TEL /2004/12975 **Managing Director : Vemuri Radha Krishna**, Founder: K.L.N.Prasad.